Reg. No. 1118

వివిధ్రక రెండు ఆణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 21-7-43 No. 93

రెండున్నరలక్షల నాజీసేనకు దిగ్బంధం

ఓరెల్‌రంగము మరొక స్టాలిన్‌గ్రాడు కాబోతుంది

బియల్గరాడ ప్రదేశంలో రష్యనుల తిరుగుదాడులు

మాస్కో, జూలై 20:—

ఓరెలుప్రదేశమున యుద్ధ మిప్పుడు స్టాలిన్గ్రాడుయుద్ధమును పోలియున్నది. జర్మనులు నిలువరించిన తి : వ్రత స్టాలిన్గ్రాడురంగమున, రెండులక్షలకు పైగా జర్మనుసేన చుట్టుముట్టబడెను. ఓరెలుప్రదేశమునను శత్రువును అణచివేసి తిరుగుదెబ్బ కొట్టి ముందుకు జమచున్న సోవియటుసైన్యము 2½ లక్షల శత్రుసేనను చుట్టివేయగలుగుచున్నది.

పారిపోవుదారులు మూతపడినవి

ఓరెలువంకకు ఈశాన్యమునుండియు దక్షిణమునుండియు రష్యనులు సాగించిన పురోగమనమువల్ల జర్మనులు ఓరెలుప్రదేశమునుండి పారిపోవుటకు ఒక్కమార్గము తప్ప తక్కిన మార్గములన్నియు మూతపడినవి. ఆమార్గ మేదనగా, ఇన్పట ఉన్నతభూమి యొక్క పడమటికొనవగల ఏబదిమైళ్లస్థలమును మీదుగా పోవునది. ఈ ఏబదిమైళ్ల స్థలమును గూడ సోవియటు సేనస్వాధీనము చేసికొనుచో నాజీసేనకు దారులన్నియు బందు అగును.

గొరొడిషీ స్వాధీనం

ఉత్తరమునుండి వచ్చి ఓరెలు-బ్రియాన్స్కు రైలుమార్గమును ఛేదించి దక్షిణముగా పోయి రష్యనులు గొరొడిషీని శత్రురహితమొనరించిరని రష్యను ప్రకటనవల్ల తెలియుచున్నది. గొరొడిషీ ఈ రైలుమార్గమునకు 8 మైళ్లు దక్షిణము. ఓరెలుకు సుమారు 25 మైళ్ల పడమర.

మాస్కోకు భయం తొలగినది

ఓరెలుకు 30 మైళ్ల ఈశాన్యమున, అనగా ఓరెలు-మాస్కో రైలు మార్గమున మిత్సెన్స్కు పట్టణము సోవియటు వాస్తవగతమగుట చేత మాస్కోనంకకు జర్మనులు పురోగమింతురను భయము తొలగినది. ఓరెలు ప్రదేశము తమ వారి చేతికి చిక్కినట్లు సోవియటుప్రకటన తెలుపుచున్న మూడవ స్థలము వారాసిలోనో ఇది ఎల్‌టు-ఓరెలు రైలుమార్గమున ఓరెలుకు నుంటిగా తూర్పు దిక్కున నున్నది.

ఓరెలునగరమున కషాయము

ఈ ప్రదేశమున యుద్ధము ముదిరి ఓరెలు నగరమున కషాయము తెచ్చిపెట్టుచున్నది. ఈశాన్యమునుండియు దక్షిణదిశనుండియు రష్యనుసేనలు విజృంభించి ఘేరంగులబలిమి వల్లను క్రొత్తగా అలవరచుకొన్న యుద్ధతంత్రమువల్లను నగరమును పట్టివేయ జూచుచున్నవి. శత్రువు ముందునుండి సన్నాహములు చేసికొని స్థిరపడియున్న స్థలములను ఒకదానివెంబడి, నొకదానిని ఆక్రమింపగలుగుటనుబట్టి రష్యనుల క్రొత్తయుద్ధతంత్రము అమోఘముగా పనిచేయుచున్నదనియే చెప్పవలెను.

ఓరెలు బ్రియాన్స్కు రైలుమార్గ విచ్ఛేద ఫలితం

కొన్నివేలలు ముట్టడికి తాళుకొనగలుగు రీతిగా జర్మనులు ఓరెలురక్షణలను నిర్మించిరి కాని బ్రియాన్స్కునుండి ఆహారపదార్థములు ఇతరసప్లయిలు రాకుండ ఆ రైలు మార్గము ఛేదింపబడుటచేత ఓరెలు అతికాలము నిలువబడుట అసంభవము.

జర్మనుల తిరుగుదాడులు

ఓరెలువ కుత్తరమున జర్మనులు రష్యనులపై తిరుగుదాడులు సాగించిరి. కాని అవి ఏమియు ప్రయోజనకారులు కాలేదని రష్యనులేడియో చెప్పినది. ఈ తిరుగుదాడులు ఫలకారులు కాకపోగా చాలా శత్రుసేనను బలితీసికొనెను. రష్యనులు ఐదారు మైళ్లు ముందుకుపోగలిగిరి.

ఓరెలుకు దక్షిణమునను శత్రువు పోగొట్టుకొన్న స్థలములను తాబట్టుకొనులకై చేసిన యత్నము లన్నియు వృథాయైనవి.

తూర్పునుండి ఓరెలును సమీపించు సోవియటుసేన ఒకనగరిని లంఘించినట్లు సోవియటుప్రకటనలో కలదు.

బియల్గరాడు ప్రదేశము

కుర్స్కు ప్రదేశమున జర్మనుల ఆర్భాటమణగి యుద్ధము సంధించియున్నది. ఇంకను దక్షిణమున బియల్గరాడుప్రదేశమున సోవియటుసేన శత్రు సేనపై తిరుగుదెబ్బకొట్టి ఆరేడుమైళ్లు ముందుకు వచ్చెను.

యుక్రేను రంగము

పై విశేషము లన్నియు మాస్కోరంగపు దక్షిణ భాగమును ఓరెలు - కుర్స్కు ప్రదేశాలు ప్రాంతమునకు సంబంధించినవి. లేదు ఖార్కోవునకు యుక్రేనులో ఇయిమిల్లుయట్సమునను వారసిలావుగ్రాడును ఉత్తరపు సోవియటుసేనలు డాసెట్టు కరించుటకు దాటి శత్రువుతో గొప్ప విద్యుమునకు దిగినవి. ఇన్పట యుద్ధము

వైరృతి పసిఫిక్ :

కొమియాటం కొరకు పోరాటం

న్యూగినీ యుద్ధపరిస్థితి

న్యూగినీలో ముబోనుండి బయలుదేరిన మిత్రసేనలు సాలామువాను లక్ష్యముగా పట్టుకొని దారిలోనున్న కొమియాటమును పట్టుకొనుటకు సిద్ధమైనవి. కాని కొమియాటమునకు పోవుమార్గమంతా సుగమమైనదికాదు కనుక త్వరిత ఫలితమును సాధింపజాలవు. అదిగాక జపానువారు ప్రతి అంగుళపు నేలను పట్టుదలతో సంరక్షించుకొనుచున్నారే కాని ఎచ్చటను నులభముగా దారినిడుచుటలేదు. సాలామువాళ్లని శత్రుసేన కపాయ మేర్పడుస్థితి రాకముందు ఇంకను ఇతరుల చొచ్చుక్రమము పోరాటములు జరుగవలసియుండును.

ఇప్పుడిప్పుడే జపానుసేన ముబో పరిసరములనుండి కోమియాటం వంకకు వెనుకకు తగ్గుచున్నది.

సాలమవు యుద్ధము

సాలమవు దీవులలో న్యూజార్జియాలోని ముండా విమానాశ్రయమునకు రెండుమూడు మైళ్లదూరమున తూర్పునగల లిల్లియోవద్ద మరికొంత స్థలమును మిత్రబలం తమ ఆక్రమణముక్రిందకు తెచ్చుకొన్నది.

జపాను యుద్ధనావల ముసుక

"బెల్లాసముద్రశాఖలో రెండు జపాను డిస్ట్రాయర్లను ఒక జపాను క్రూయిజరును మిత్రవిమానములు ముంచినవి. మరొకడిస్ట్రాయరుగూడ మణిగిపోయి యుండును. ఇంకొక డిస్ట్రాయరు, ఒక సైనికరవాణానావ మిత్రపైమానికుల బాంబెబ్బలకు పాడైపోయినవి" అని వైరృతి పసిఫిక్ మిత్రమండలి కేంద్రస్థానమునుండి ప్రకటన వెలువడెను.

గ్రీసు భూభాగం బల్గేరియాకు దత్తం

కైరో, జూలై 21:—

పెలోనికాయను అందుకు సమీపంగా నుండే భూప్రదేశము తప్ప మాసిడోనియా అంతయును జర్మనీ బల్గేరియాకు దత్తం చేసినదని ఈ వార్త హెలెనిక్ వార్తాసంస్థానికి యథేచ్ఛగా సమాచారం తెలిసెను. ఈ విధముగా బల్గేరియాకు యిచ్చివేసిన ప్రదేశమును గ్రీసు అధికారులు ఉద్యోగులు వదలివేసి సాలోనికాకు వచ్చివేశారనియు మాసిడోనియా ప్రజలలో విశేషముగా అశాంతి కలిగినదనియు యీ వార్త తెలుపుచున్నది

హిట్లరు ముసోలినీలు

సైనిక వ్యవహారాలు చర్చించారు

మధ్యధరా స్థితిగతులపై ప్రాముఖ్యం వహించెను

లండను, జూలై 20:—

ఉత్తర ఇటలీయందలి ఒక పట్టణములో నున్న హిట్లరు, ముసులినీగారలు సమావేశమైనట్లు నేటిరాత్రి హిట్లరు కార్యస్థానము నుండి ప్రకటన వెలువడినది. జర్మన్ న్యూస్ ఏజన్సీ ఈ ప్రకటనను ఉన్నిఖించుచు సైనిక సంబంధమగు విషయములు చర్చింపబడెనని తెలిపెను.

జర్మన్ న్యూస్ ఏజన్సీ రాజకీయవిశేషజ్ఞుడు ఈ క్రిందివిధముగా వ్రాసెను:—

చర్చలయందు మధ్యధరాప్రాంత పరిస్థితులు ప్రాధాన్యము వహించెనని ఊహింపవచ్చును. తూర్పున అక్షరాజ్యముల రక్షణశ్రేణులపై సోవియటు సైనికనిదహనములు గావించుచున్న ప్రచండ దాడుల మూలకముగానూ, మధ్యధరాసముద్రములో బ్రిటిష్, అమెరికనుసేనలు దిగినందువలనను యేర్పడిన స్థితిగతుల పరిశీలింపబడెను. భ్రమలేకుండ, నిజపరిస్థితులను గుర్తించి, అక్షరాజ్యముల సర్వసేనాధిపతులగు హిట్లరు ముసులినీలు ప్రతిక్రియలు గావించుట కవసరమగు చర్యల నన్నిటిని తూచి ఏకాభిప్రాయమునకు వచ్చిరని తలపవచ్చును. ఈ పరిశీలనమునందు మధ్యధరా ప్రాంతమునందలి పరివర్తనలు ప్రాధాన్యము వహించెనని యూహింపవచ్చును. ప్రకటన వున్నదున్నటి ఈ చర్చలు సైనిక సంబంధమైనవని స్పష్టమగుచున్నది.

గత సమావేశము ఏప్రిలులో జరిగెను

మూలెత్ లైన్సువద్ద అక్షరాజ్యములకు ఓటమి కలిగినతరువాత టునీషియాయందలి పరిస్థితులు విషమించినప్పుడు గత ఏప్రిల్ 7 వ తేదీనుండి 10 వ తేదీ వరకు హిట్లరు ముసులినీలు హిట్లరు మకాయందు సమావేశమై యుండిరి. ఇటలీ యుద్ధములో ప్రవేశించిన తరువాత ఉభయులు సమావేశమగుట కిది ఐదవసారి.

వేలకొలది కుటుంబములు తరలిపోవుచున్నవి

రోము పై విమానదాడి ఫలితము

21 రాష్ట్రములు యుద్ధప్రాంతములుగా ప్రకటించబడెను

లండను, జూలై 20:—

మిత్రవిమానదాడికి గురియైన ఇటలీముఖ్య పట్టణము రోమునుండి వేలకొలది కుటుంబములు ఉత్తరదిశగాను తూర్పుదిశగాను వెడలిపోవుచున్నవని జర్మనులేడియో తెలిపెను. పనిలేని వారినందరిని రోమునగరమునుండి పంపివేయవలసినదని ఇటాలియను పత్రికలు ప్రభుత్వమునకు సలహాయిచ్చును సంపాదకీయములు వ్రాసినవి. మోటారు కారులున్నవారు ఆ కారులలో తమకుటుంబములను జేరవేయుట కధికారు లనుమతి యిచ్చిరి ఒకవేళ సైనికరవాణ మములబరచినచో ప్రజలకీర్తిగా నవదుకొనవలెనో తెలుపుటకై రోములో వివిధ స్థలములలో కరపత్రము లంటించిరి.

21 రాష్ట్రములలో కలిసమగు ఉత్తరువులు

ఇటలీలో 21 రాష్ట్రములను యుద్ధప్రాంతములుగా ప్రకటించి ఇటాలియను ప్రభుత్వము తదనుగుణముగా అద్భుత కలిసమగు నియమ నిషేధములు విధించినట్లును, రోము ఈ ప్రాంతములలో ఒకటి కానట్లును జర్మను లేడియో దీని ప్రకటించినది

ఇటలీ పశ్చిమభాగపు మధ్యభాగమున నున్న లాజియోలుపశ్చిమ రాష్ట్రములలో మిత్రసంరంభము బాగ చూపినచో, ముట్టడి పూనుచున్నదని తెలుపుటకు గాను, సర్చిగంటలు ప్రోగింపబడునని ఇటాలియను పత్రికలు తెలియజేసెను. అప్పుడు ప్రజలెవ్వరు ఇల్లువదలి బయటకు రాగూడదు. రోజ్జ మీద మోటారుకార్లుగాని ఇతరమైన బండ్లు కాని నడవరాదు. ఆసమయమున ఆరాష్ట్రాలలో ప్రవేశించుటకు ప్రత్యేకాజ్ఞ మతి అవసరము.

దాడి జరిగినప్పుడు ముప్పొలిని లేడు

రోముపై బాంబులు పడినప్పుడుముప్పొలినీ రోములో లేడు. హిట్లరుతో మాట్లాడుటకై ఉత్తర ఇటలీలో ఒక పట్టణము వరకు పోయియుండెను.

బ్రిటిషు పార్లమెంటులో ప్రశ్న

బ్రిటిషు పార్లమెంటు ప్రభువులసభలో రోమన్ కాతలిక్ క్రైస్తవ ప్రముఖులగు ఫిట్జలాన్ ప్రభువు రోమన్ క్రైస్తవ గురువీక్షణమగు రోమును బాంబు చేయవలసిన అవసరమేమి ఏర్పడెననియు మత ప్రాముఖ్యము గల స్థిరనాదికములకు నష్టము కలిగినదా అనియు ప్రశ్నించిరి. రెండవ ప్రశ్నకు సమాధానము చెప్పుటకు తగినన్ని వివరములు లేవనింకను చేరలేదని ప్రభుత్వము తరపున మంత్రి క్రాన్బోర్న్ గారు జవాబు చెప్పుచు బాంబులు వేయవలసి వచ్చినకారణ మిదానితిగా విశదీకరించిరి:—"ముప్పొలినీ ఫాసిస్టు ప్రభుత్వమునకు కేంద్రమగుటవల్లను, యుద్ధసన్నాహములకు నిలయమగుటవల్లను సైనికప్రధాన మైనదనుట ఇటలీ ఉత్తరపు కొనమండి దక్షిణపు కొనమండి జేరవేయు రైలుమార్గమున ముఖ్యస్థలమగుట వల్లను, అవసరమైనపుడు రోముపై దాడి జరుపక తప్పదని మొదటి

(2 వ పేజీ చూడుడు)

కృష్ణానది వరదలు

గుంటూరు తాలూకాలో చాలగ్రామాల జలమయం

ప్రజలకు తిండిలేదు. పశువులకు మేతలేదు

గుంటూరు, జూలై 19:—

గుంటూరు తాలూకా రైతుసంఘం అధ్యక్షులు అగ్గన్నైజగులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

గుంటూరుతాలూకాలో దాదాపు 25 గ్రామాలు కృష్ణానదివరదలవల్ల చాల నష్టపడుచున్నవి. అందులో 20 గ్రామాలు పైకుంఠపురం, మందలుకొని నీరుకొండవరకు పూర్తిగా నీటిమయమై ఇతరప్రపంచంతో రాకపోకల కేలాటి అవకాశంలేకుండా పోయాయి. ఆ గ్రామాలకు నేడు జిల్లాలంటే పడవల సహాయంతో తప్ప బొత్తుగా జిల్లాలకు వీలులేకుండా పోయింది. యీ నెల 15 వ తేదీన కృష్ణానదిలో వరదలు ప్రారంభమయాయి. 20 గ్రామాలు ప్రవాహ మధ్యంలో చిక్కుకున్నవి. యింకా కొన్ని గ్రామాలు ప్రమాదానికి గురియగా నున్నవి. యిప్పటికే పైగ్రామాల పొలాలు పైర్లన్నీ సహా 1 అడుగు మొదలు కిలోకళ అడుగుల లోతు వరకు మునకలువేశాయి. రాయిపూడి గ్రామంలో ఒక 80 సంవత్సరముల వృద్ధుడు 30 సంవత్సరములనుండి యింతటి వరదలు యెప్పుడూ చూచలేదన్నాడు.

నీటిలో మునిగిన గ్రామాలు

నీటిమయమయిన గ్రామాలస్థితి ఎలావున్నదో యింతవరకు తెలియుటలేదు. ఆ గ్రామాలకు పడవలసౌకర్యంకూడా బొత్తుగా లేదు. గ్రామమంతా నీటిమయమయిపోయాయిండ్లలో నీళ్లుచేరుకొనగా కూలిపోకుండేటట్లు కొయ్యలతో గొడ్లతో అల్లాడుచున్నారు. మేము ఒకపడవపై నాల్గుగ్రామాలు మాత్రం చూచి వచ్చితిమి. వాటిలో 100-కి 25 యిండ్లు యిప్పటికే పూర్తిగా కూలిపోవుటలో నిలవించ వీలులేకుండాపోవుటలో జరిగింది. పశువులకు మేత లేదు. ప్రజలకు తిండి లేదు. చొప్పవామలన్నీ నీళ్లలో తడిసిపోవుటలో ప్రవాహంలో కొటుకుపోవుటలో జరిగింది.

కూలీల దుస్థితి

ప్రవాహానికి గురియైనగ్రామాలలోని నీదరైన వ్యవసాయకూలీలస్థితి చెప్ప నలవికాకుండా వుంది. ఏరోజుకారోజు కూలి తెచ్చుకుని బ్రతుకుచే కూలివారి నిత్యజీవనం. దీనితో యిండ్లలోనుండి బయటికివచ్చే వీలులేకుండా పోయింది. పశువులు లేవు. గ్రామాలు వరదలమయమై పోయాయి. కండ్లయెదుటే చూస్తుండగా కొంపలు కూలిపోతున్నాయి. బిడ్డలతోసహా కూటికిమలమలమాడిపోతున్నారు. ప్రక్కవూరికైనా వెళ్లి ధాన్యంకొని తెచ్చుకొందామంటే పడవల సౌకర్యంలేదు. అనేకగ్రామాలలో స్త్రీలూ పసిబిడ్డలూ జలదిగ్బంధనమైనదని తెలుస్తుంది. ఒక వూరినుండి యింకొకవూరికి రాకపోకలకు బొత్తుగా వీలులేకపోవుటవల్ల సరియైన వార్తలు తెలుసుకొనుట కష్టంగా వుంది. పశువులతో యీగ్రామాలు యినివరకే చాలా నష్టపడ్డాయి. పుండుకు పుల్లమోదరుగా యీ వరదలతో సర్వనాశనం సంభవించింది

వైద్యకు నష్టం

యీవేదు నష్టంగా కొలకలైనందున యింతవరకు నయిన్లు బాగానేవున్నాయి. యీ కరువుకాలంలో ఏదో కొంత పునాస పంట చేతికొస్తుందని చూస్తే ఏదోవిధంగా ఈ కరువు వెళ్లబుచ్చవచ్చని రైతులు కూలీలు ఆశపడ్డారు. కాని నేటి యీ క్రొత్తవరదలు ఆ యాశలను అడియాశలు చేసివేశాయి. పేలకొలది యకరాల పేరుశగ మొక్కజొన్న, సీజ పైర్లు పూర్తిగా పాడయిపోయాయి. ఒక్క పేరుశగపైరు నష్టాన్ని లెక్కపెట్టే 1. వైకుంఠపురం, 2. మద్దూరు, 3. హరిశ్చంద్రపురం, 4. బాపుపాలెం, 5. అబ్బరాజుపాలెం, 6. వొంటిపాడు, 7. రాయిపూడి, 8. పుట్లూరు, 9. లింగాయపాలెం, 10 వుద్దండ్రాయని పాలెం, 11. పెదులంక పాలెం, 12. పెలగపూడి, 13. నుందుపం, 14. జెంకటపాలెం, 15. కృష్ణాయపాలెం. 16. నాలపాడు, 17. భాగమూరు, 18. నీరుకొండ, 19. అయినవోలు, 20 పేరేపూడి, (యిపి పూర్తిగా యిప్పటికే నీటిమయమైన గ్రామాలు) 10 లేల యకరాలు పూర్తిగా నష్టపడి పోయింది. మొక్కజొన్న సజ్జపైర్లు ఎంతవుంటుందో

(4..వ పేజీ చూడుడు)

కురైల్ పైన బాంబులు

సైబీరియాలో జపాను నౌకాశ్రయము

అమెరికను పైమానికులు ఆలూషియనులను చివెడలిరి

వాషింగ్టన్, జూలై 20:—

అమెరికా బిలేబిన బాంబర్లదళ మొకటి పోమవారంనాడు కురైల్ ద్వీపావళిలో శిఖరమునున్న పరాముషిర్ అనుద్వీపసముపై దాడిపలిపెను. బాంబులు అనేకమంటలు లేవదీసెను. పరాముషిర్ జలసంధిలో యుండిన జపానువారవలకు కడుసమీపంగా బాంబులెబ్బలు తగిలెను, అని యీరాత్రి వెలువడిన నౌకాశాఖ ప్రకటన వెలువుచున్నది.

ఈ కురైల్ ద్వీపావళి సైబీరియాలో గల కమచట్కా పెనిన్సులానుండి జపాను వరకు గలదు.

పరాముషిర్ అను స్థలంకురైల్ ద్వీపావళి ఉత్తర మొనలో జపాను నౌకాస్థావరమై యున్నది. ఇది టోకియోకు యాభైమైళ్లదూరము నగలదు. టోకియోదాడి అనంతరం జపాను భూభాగం మీద యీదాడి జరుగుట అమెరికను విమానాల ప్రథమ విజృంభణ చర్యగా నెంచబడుచున్నది. అమెరికా విమానాలు పశ్చిమ అలూషియను దీవులలో నుండి బయలుదేరి వచ్చినట్లు నమ్మబడుచున్నది.

జపానుతో సంగ్రామము ఇంకా ఆరేండ్లు జరుగవచ్చు

అమెరికా నౌకాధికారి అంచనా

జయం సులభసాధ్యం కాదని నాక్సు హెచ్చరిక

వాషింగ్టన్, జూలై 20:—

జపానుతో యుద్ధము 1949 సం॥ వరకు జరుగునని అమెరికా సం॥ రాం॥ నౌకాదళము తలచుచున్నట్లు నౌకాశాఖ సహాయ సేనాధిపతి అడ్మిరల్ ఫ్రెడ్రిక్ హారిసుగారు నూచించిరి.

కర్నల్ నాక్సుగారు పత్రికా ప్రతినిధుల సభ గావించెను. ఆ సభలో 'యుద్ధ మెప్పుడు ముగియును?' అని ప్రశ్నింపగా 1949 సం॥ వరకు యుద్ధము చేయగల నౌకాదళమును మేము నిర్మించుచున్నాము' అని అడ్మిరల్ హారిసుగారు బదులు చెప్పిరి.

బిగోపా రంగములో జర్మనీబలము త్వరలో శిథిలమగునని ఆశించుట కేవలము వాంఛామాత్రమే. జర్మనీవారితో సమాన ప్రతిపత్తిపై పోరాడవలసినచో మిత్రదేశములు ఐరోపాఖండములోని కడుసున్నెట్టలేను, జపానువారి నౌకాదళము కంటె మన కిప్పుడు పెద్ద నౌకాదళము కలదు. కాని మన నౌకాదళము, విమానదళము గూడ జపానువారి దళములకు యిబ్బడిగా నందుటవసరము. ఈ యుద్ధము వారికి అత్యంతభారమగునట్లు చేయుచో మరియొక యుద్ధములో వారు ప్రవేశింపరు.

కర్నల్ నాక్సుగారు రిట్లుచెప్పిరి:—

విజయము త్వరలో చేకూరునను ఆశతో కూడిన అవివేకప్రసంగము లిటీవల దేశములో పెచ్చుపెరిగినవి. ఉత్తరోత్తర యుద్ధములో విజయము కలుగుట కింతకంటె గొప్ప ప్రతిబంధకము వేరొకటి యుండబోదు. మిత్రమండలి వారు స్వయంగా యుద్ధమును ప్రారంభించి అక్షరాజ్యముల వెలుపలి రక్షణశ్రేణులను ఛేదించవలను, ఐరోపాఖండమునందలి ప్రధాన దుర్గములను ఛేదింప నింకను పూనుకొనలేదు. ఐరోపాఖండమునంతటిని ఆక్రమించుకొని హిట్లరు అధికారము చెలాయించుచున్నాడు. ఆతని సేనలును, సామగ్రియు నింకను తెరుగలేదు. ఇట్టిస్థితిలో విజయమునుగూర్చి ప్రసంగించుట అవివేకము. బుద్ధిపూర్వకముగ కాకపోయినను యిట్టి ఆశాపూరితమగు సంభాషణవల్ల అమెరికా యుద్ధసామగ్రి ఉత్పత్తి తగ్గుచున్నది. ఇందుకు మన మెంతమాత్రము అంగీకరింపజాలము. సిసిలీ అక్షరాజ్యముల వెలుపలి దుర్గముమాత్రమే. మనము ఆయుధ పరికరముల నొసంగవలసిన సైన్యము లెన్నియో కలవు. సిసిలీని ఆక్రమించుకొనుట కింత నొప్పనేన అవసరమైనప్పుడు ఐరోపాను జయించుట కెంతసేన అవసరమో ఊహించుకొనవచ్చును. ఐరోపాఖండములో ప్రవేశించునప్పుడు 70, 80 లక్షల సేనను మన మెదుర్కొనవలసి యుండును.

విల్సన్ గారు

ఈనెల మనము 8500 విమానములను నిర్మించి యుండవలసినది. కాని ఈ సంఖ్య చేకూరునట్లు కనబడదు. బొస్టన్ గ్రామల పనివారిసమ్మెవల్ల గతమాసపుటి రోజులలో ఉక్కుఉత్పత్తి 3 లక్షల టన్నులు తగ్గినది. ఈలోటు భర్తీచేయునిచో సముద్రంలో మనకు నావలు నష్టమగును.

కటానియా పతనం రే పో మా పో!

సిసిలీ మధ్యప్రాంతంలో అక్షసేనల బలహీనత

అష్టమసైన్యానికి జర్మనుల తీవ్రప్రతిఘటన

న్యూయార్కు, జూలై 20:—

ఆల్జీర్సునుండి ఒక అమెరికను రేడియో ప్రకటన యిట్లు తెలియజేయుచున్నది బ్రిటిషు అష్టమసైన్యం కొన్నిచోట్ల ముందుకు పోయే మార్గముల స్వీకరించుకొనుటవల్ల కాటానియా నగరం మిత్రసేన వశమగుటకు సిద్ధంగా ఉన్నది.

మరొక ఇటాలియను సేనాని పట్టువడెను

ఆల్జీర్సునుండి రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

కాటానియాపట్టణ మనే నగరం అమెరికను సేనలకు వశమైనదిగా. ఇది సిసిలీదీవిలో మధ్యగా ఉంది. ఈ పట్టణం అమెరికనుసేనకు వశమైనపిమ్మట, అమెరికనుసేన ఎన్నాపైపుకు నడకసాగించినది. ఇటాలియను పైరికుల ప్రతిఘటన చాలా దుర్బలంగా ఉంది. ఇటాలియనుపైరికులు యిదివరలో అనేక యుద్ధరంగములలో పోరాడి విసిగి వేసారియున్నారు. ఇటువంటి ఇటాలియను సైనికులు వందలకొలదిగా మిత్రసేనలకు లొంగిపోవుచున్నారు. ఇటాలియనుల తొలుపు 54 వ డివిజనుయొక్క సేనానియను జనరలు గియులియోసిజారీగారిని పోర్సిజారీ యుద్ధఖైదీగా పట్టుకొనబడెను. ఇటాలియను సైన్యములోని డివిజనులు తొలుపు సేనాధిపతులు ఇరువురలో ముగ్గురు లొంగిపోయిరి. ఇతరు నాల్గవసేనాపతి.

ఎన్నాకు పడమరగా 10 మైళ్లదూరంలో ఉన్న సాంటాకాటెరినా వైపుకు అమెరికను సేన పయ్యెదగా ముందుకు సాగిపోవుచున్నది. దీనినిబట్టి చూడగా ఎన్నా నగరమును వశపర్చుకొనకుండా, అమెరికనుసేన దాని ప్రక్కనుంచియే మరింత ముందుకుపోయత్నించు చున్నది. కెనడా సేన మాత్రము ఎన్నాపట్టణంమీదకు నూటిగా దండెత్తుచున్నది.

అక్షసేనల ప్రతిఘటన ఎక్కువగా ఏమీ కన్పించుటలేదు. మిత్రసేనలు అగ్రిగెంటోను వశపరచుకొని, అగ్రిగెంటో బాటి ఇంకా ఉత్తరంగా పోవుచున్నవి. ఎంపిడోకిలో కూడా మిత్రసేనల వశమైనది. ఇది చాలా ముఖ్యమైన ప్రదేశం. ఇది ఇటాలియనుల నౌకాశ్రయంగా ఉన్నది.

అమెరికనుసేనలకు చాలామంది శత్రుపైరికులు ఖైదీలుగా లొంగిపోవుచున్నారు. వీరిలో నూటికి 60 వంకుమంది సిసిలీ నివాసులై యున్నారు.

కెనడాసేనలతో 15-వ జర్మనుటాంకు డివిజను పోరాడుచున్నది.

బ్రిటిషు అష్టమసైన్యం కాటానియాకు మీదకు దండెత్తిపోవుచున్నది బ్రిటిషుపక్ష అష్టమసైన్యం ముందుకు సాగిపోవుటకు మార్గసోపానము స్వీకరించుకొని యున్నది.

బ్రిటిషు అష్టమసైన్యంతో జర్మను టాంకు దళములు పోరాడుచున్నవి. కాని అవి వెనుకకు తరిమివేయబడెను. అచట నొక నదిని దాటుటకు అష్టమసైన్యం తగిన లేవుస్థలములను వశపరచుకొన్నది. ఈ లేవుస్థలాలు సమ్రతీరం మొదలుకొని రామక్కు అను పట్టణమువరకు కలవు.

రాండాజో అను పట్టణంమీదను ఎట్నా పర్వతం చుట్టుతిరిగి వుత్తరంగా మెస్సీనా వరకు పోయే రాజమార్గములమీదను మిత్రవిమానాలు 46 టన్నుల బాంబులను వేసెను. సిసిలీదీవిలోని అనేక ప్రాంతాలలోని శత్రుస్థావరములందున్న రైలుబండ్లమీద బాంబులు వేయబడెను. అవి ధ్వంసం చేయబడెను. స్పైసానో, నికోసియా, రాండాజో అను పట్టణాలవద్దనున్న రస్తాలమీద బాంబులు వేయబడెను. ఒకచోట శత్రుసేనల తొలుపు 50 హెచ్చారు బాంబులమీద మిత్రవిమానాలు చాలా క్రిందుగా ఎగురుచు మరఫిరంగులను కాల్చెను.

ఎన్నాపట్టణం విషమస్థితిలో ఉంది

ఆల్జీర్సు, జూలై 20:—

సిసిలీదీవిలో మధ్యగా నున్నట్టియు అనేక రహదారి మార్గములకు కూడలిగా నున్నట్టియు ఎన్నాపట్టణం చాలా ప్రమాదాస్థలో ఉన్నది. మిత్రసేనల ఫిరంగుల బారులో ఆ పట్టణం ఉన్నది.

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

పిగూజా ఆర్మేనీనాంకి కెనడాసేనలు అతివేగంగా ముందుకుపోవుచున్నవి. ఎన్నా పట్టణం సమీప ప్రాంతంలోనికి చేరినవి.

రోస్తా ప్రాంతమునుండి మిత్రమండలి యుద్ధనావలు కాటానియామీదున్నూ, మెస్సీనామీదున్నూ, మధ్యను కోస్తాపెంటనున్న రస్తామీద ఫిరంగులను కాల్చుచున్నవి. ఎట్నా పర్వత తూర్పు ప్రదేశాలమీదకూడా ఫిరంగులను కాల్చుచున్నవి. ఎట్నానుంచి జర్మను సేనలు రాండాజో వైపుకు పారిపోవుటకు అవకాశములు కలవు. అందువల్ల రాండాజో మీద మిత్రవిమానాలు బాంబులు వేయుచున్నవి.

కాటానియావద్ద జరుగుచున్న యుద్ధములో పోరాడుచున్న జర్మను విమానదళము ఫీల్డు మార్షలు వుల్ఫ్రాం రిక్తోఫెనుగారి ఆధిపత్యములో ఉన్నది. ఈ జర్మను విమానదళములోని జర్మను పైమానికులు రష్యను యుద్ధరంగము నుండి సిసిలీకి రప్పింపబడినవారై యున్నారు.

సీసా 1 కి 1 రూపాయి

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholar ship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

అమ్మకం

విశాఖపట్టణం, మహారాణిపేటలో, గోఖేలోడ్డునందు విలువగల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు బాక్సు నెం. 846, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

కావలెను

బెజవాడ మునిసిపాలిటీ

స్టోర్కు సూపరింటెండెంటు కావలెను. 21-10-41 తేదీ జి.ఓ. నెం 2887, ఎల్. ఎ. లో నిర్దేశించబడిన యోగ్యతలు కలిగియుండవలెను. దరఖాస్తులు 28-7-43 లోగా చేరవలెను. కమీషనరు.

పాలకొల్లు మునిసిపాలిటీ

ఒక టెంపరరీ ట్రేసరును (Tracer) రు 25-4-30-2/2-40 స్కేలులో అప్పాయింటుచేయుటకు దరఖాస్తులు 30-7-43 తేదీవరకు తీసికొనబడును. దరఖాస్తుదారులు 21-11-1940 తేదీ నెం 4033 రు గల గవర్నమెంటు హుకుము ప్రకారము యోగ్యతలు గలిగియుండవలెను.

బి. సూర్యనారాయణరావు, కమీషనరు.

ప్రకటన

సూరవ నెంబరు, జరీ అంచులు, రకరకాలు 3-6 అంగిలు వెడల్పు బోర్డర్లు గలవి. 5-9 గజాల పొడవుగల చీరెలు గ్యారంటీ రంగులతో గజం రు 2/4/- మొదలు రు 4/-ల వరకు గలవు. డిటో సిల్కు, జరీబోర్డర్లు గజం రు 3/8/- మొదలు రు 6 వరకు గలవు. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.

C. Lingi Chetty,
Cloth Merchant, Coimbatore.

ఏలం నోటీసు

విజయనగరం యస్టేటు యిలాకా, గజపతినగరం వి. రాణాలోని ఈ దిగువ నోటు కాబడిన గ్రామములలోని బంజర్లు సాను హక్కు నజరానాకు 26-7-43 తేదీని విశాఖపట్నం బంగళాలో బహిరంగముగ యేలం వేయబడును.

1. రొంపెల్లివల్స పర్వె 6.11; 14.87 యకరములు పెట్టున్నయ. 3 29 లు పల్లమున్నవి.
2. పత్తి దాడేరు సర్వె 173,174 నంబర్లు యకరములు 12.57 లు మెట్టు.
3. వాసుదేవపురం పర్వె 1,2,5,6,8,9 నంబర్లలో షుమారు 110.00 యకరములు మెట్టు.

కావలసినవారు పోగట్టాకు, జాబా అమీనుగారికి గాని, యస్టేటు కలెక్టరు వారికి గాని వ్రాయవలెను.

(సం) కె. ఎస్. అనంతరామన్, ఎస్టేటు కలెక్టరు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్.,

డా॥ ఆవంట లక్ష్మీపతి, బి.ఎ.ఎం.బి.బి.ఎం: ఖ్యాతిగల్గిన గారిచే స్థాపింపబడినది. శాస్త్రీయమైన ఔషధములకు పుట్టినిల్లు. మా వ్యక్తిగతప్రాణ, సిద్ధమకరధ్వజము, వసంతకుసుమాకరములను వాడిచూడుడు. మలబద్ధమునకు, మాధాన్యకాదిచేర్యం చాలమంచిది

మేనేజరు, 48 హారిస్ రోడ్డు, మద్రాసు.
ప్రస్తుతము, సర్కసు మైదానము, గవర్నరుపేట, బెజవాడ.

రూ. 1,000 లు పందెము

అద్భుతపరిశోధన

మాజిక్ ఉంగరము

ఈ ఉంగరము కనిపెట్టబడ్డ విద్య ఆధారంగా తయారుకాబడినది. ఈ ఉంగరం ధరించి ప్రక్కవారితో మాటాడి, ఆడించి, పోగాలు మొదలైన అపాయాలనుంచి కాపాడుకుంటే మిమ్మల్ని స్వేచ్ఛించేవారు తక్కువ మీరంటే అతిఆప్యాయంగా వుంటారు. ప్రేమ, పోట్లాటలలో జయం కలిగి మీకు కావలసిన గౌరవాలను పొందగలరు. అది మీకు కీర్తి కలిగించి ఉపకరించును. E(2-85)

ఒకటి 1 కి రూ. 1/16/, రూ. 5/-లకు 3, రూ. 18/-లకు 18. బాస్టేజి వేరు.

గుణ మివ్వనిదో వెల వాపసు.

EASTERN ARTS ACADAMY, P. B. 330. LAHORE.

నర్సారావుపేట చందాదారులకు మనవి

నరసారావుపేటలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ పత్రికలను వారి స్వంతబాధ్యతమీద అమ్ముటకు శ్రీ పి. నరేంద్రనాథదత్తుగారి స్థానే శ్రీ పాతర్లగడ్డ శ్రీరామమూర్తిగారిని మానేజింగ్ ఏజంటుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ బ॥ పంచమి 1943 సం॥ జూలై 22 గురువారం

సూ॥ పం ఉ 7-58 మృ తె 6-0 ఉ భా తె 3-56 వర్జ్యం మ 2-10 ల 3-42 కు.

బ॥ సప్తమి జూలై 23 శుక్రవారం

సూ॥ స తె 4-35 లేద రా 3-14 వర్జ్యం మ 3-34 ల 5-7 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ చవితి బుధవారము

గుణపాఠము

పసిఫిక్ రంగములయందు అమెరికను విమానసౌకాదళము లిటీవల జపాను సైనికనాయకుల కెంతయు ఆందోళన గల్గించుచున్నవి. దక్షిణమున న్యూగినీయందును, న్యూజార్జియాయందునుగూడ, అమెరికను బలములు జపానీయుల వెనుకకు నెట్టివేయుచున్నవి. ఉత్తరమున అల్యూషియనులయందు జపాను ఆక్రమణలో నున్న కిస్కాదీవి చుట్టును దిగ్బంధన మొనర్చి తరుచు విమానములనుండి అగ్నివర్షమునకు ఆహుతిచేయుచున్నవి. అల్యూషియను దీవుల కింకను వందలకొలది మైళ్లు దక్షిణముగ నున్న జపాను నౌకాకేంద్రమగు పరముషిర్ రేవు గూడ అమెరికను విమానములచే బాంబుల వర్షమునకు గురిచేయబడెను. పసిఫిక్ యుద్ధసంఘటనలీ విధముగ విజయావహముగ నున్నను— అమెరికా నౌకాదళ ఉపప్రధానాధికారి యగు అడ్మిరల్ హార్నిగారు, పసిఫిక్ సంగ్రామము నేమాత్రము చులకన చేయకుండుట గమనింపదగియున్నది. జపానుపై యుద్ధము 1949 సంవత్సరమువరకును సాగవచ్చునని యు, ఆ సంగ్రామము ఇంతలో ముగియునని తలంచుట తప్పనియు హార్నిగారును, నౌకాకార్యదర్శి నాక్సుగారును గూడ హెచ్చరించిరి.

ఇటీవల జపానుప్రధాని టోజో లనుసరించుచున్న విధానమును సూచిస్తూ, తూర్పు ఆసియాప్రాంతములలో పోరాట మింతలో ముగియు చిహ్నములు గనుపింపవు. టోజో సేనాని ఇండోచైనా, సయాం మలయా, తూర్పుఇండియా, ఫిలిప్పీను దీవులు మొదలగు అక్రమిత దేశములయందు దీర్ఘపర్యటన మొనర్చి, ఇటీవలనే జపానుకు చేరుకొనెను. జపానుబలములు మరల త్వరలోనే విజృంభింపనున్నవనియు, ఆ విజృంభణ ఏక్షణమున నైన ప్రారంభము గావచ్చునని యు ఆతడు ప్రకటించెను. ఇది కేవలము ప్రగల్భమని గాని, బ్రిటను అమెరికాల భయపెట్టుట కుద్దేశించబడిన బెదరింపు అని గాని చెప్పుటకు వీలులేదు. బ్రిటను అమెరికా లిపుడు ఐరోపారంగములందు జర్మనీతో భీకర పోరాటమున దలపడ నున్నవి. మిత్రబలములీ ఐరోపా యుద్ధరంగములలో నిమగ్నమై యున్నపుడే, తూర్పున జపానునకుమంచియవకాశము. కనుక అక్షరాజ్యములపై మిత్రబలముల ఒత్తిడి తగ్గించుటకు కాకపోయినను, ఆసియాలో తన విజయముల సుస్థిరమొనర్చుకొనుట కైనను జపాను త్వరలోనే మరల విజృంభించుటవసరము. ఈయవకాశమును జారవిడచినయెడల, ఐరోపాయుద్ధానంతరము జపాను, ఆంగ్లో-అమెరికను సంయుక్త బలముల నొంటరిగ ననలే ప్రతిఘటింపజాలదు. కనుక, జపాను ఈ వత్సరాంతములోపునసే మరల కొత్తదాడుల ప్రారంభించుట నిశ్చయము. ఆంగ్లో-అమెరికను నాయకులు ఇట్టి విజృంభణ నూహించియే దానిని నిరోధించుటకు సమస్త సైనిక సన్నాహములను గావించుకొనిరి.

కాని, ఈ సంగ్రామమునందు విజయసాధనకు కేవలము ఆయుధసంపత్తియే గాక ప్రజాసహకారము గూడ కావలసియున్నది. ఆ విషయమును గమనించియే, జపాను నాయకులు ఆక్రమిత ప్రాంతముల ప్రజలకు ఎన్నియో వాగ్దానముల నొనర్చుచుండిరి. సంగ్రామానంతరము స్వాతంత్ర్య మొసగెదమని ఆశలు పెట్టుచుండిరి. అవి ప్రజల నెంతవరకు భ్రమింపచేయగలవనువిషయము వేరు. కాని దీనిని బట్టి, ఆక్రమిత దేశములలో ప్రజాసహకారమును సంపాదించుటకు జపానునాయకు లే విధముగ తంటాలుపడుచున్నదియు వెల్లడి యగుచున్నది. బర్మా గవర్నరగు సర్ డార్మన్ స్మిత్తుగారు బర్మాయుద్ధమును సింహావలోకన మొనర్చుచు గావించిన ప్రసంగమును గూర్చిన యెడల, విజయసాధనకు ప్రజాసహకారపు ఆవశ్యకత నిప్పటికిని బ్రిటిషు నాయకులు గుర్తించినటుల గనుపింపదు. నౌకావిమాన బలముల సహాయము లేకపోవుట చేతనే మిత్రబలములు బర్మాయందు పరాజయ మందవలసివచ్చిన దని స్మిత్తుగారు నుడివిరి. అయినను అచటి ప్రజాబాహుళ్యము మిత్రసేనలకు తగినంత సహాయ మొనర్పలేదని యు కొందరు శత్రులవైపు గూడ తిరిగిరనియు, ఆరోజులలో పత్రికాలేఖకులు గావించిన ప్రకటనలను పేరు కాదనలేదు. కాని బర్మా ప్రజలలో కొందరు, సంగ్రామానంతరము స్వపరిపాలనాధికార మొసగెదమని బ్రిటిషు ప్రభుత్వము నుండి వాగ్దానమును పొందుటకే తరుణము నుపయోగించుకొనజూచిరనియు, ప్రజానాయకులు ప్రజలలో మిత్రరాజ్యములు సంగ్రామవిధానమునకై నభిమానమును కల్గించుటకు నటించిరనియు, ప్రజానాయకులు ప్రజలలో మిత్రరాజ్యములు సంగ్రామానంతరము స్వపరిపాలనాధికార మొసగెదమని బ్రిటిషు ప్రభుత్వము నుండి వాగ్దానమును పొందుటకే తరుణము నుపయోగించుకొనజూచిరనియు, ప్రజానాయకులు ప్రజలలో మిత్రరాజ్యములు సంగ్రామవిధానమునకై నభిమానమును కల్గించుటకు నటించ

బళ్లారిలో ఆహారధాన్యము

వర్తకసంఘ తీర్మానములు

(మా విలేఖరులద్వారా)

బళ్లారి, జూలై 19:—

ఆహారధాన్యములకు, వంట చెఱుకునకు బళ్లారిలో తీవ్రనిరాదరత ప్రబలియుండుటట్లే విషాదము. తెలుపుచూ, బళ్లారి వర్తక సంఘమువారు (చేంబర్ ఆఫ్ కామర్స్) తగిన చర్యలైనా కావలెనని అధికారులను కోరుచు తీర్మానములు కావించిరి. నిన్న జరిగిన కార్యనిర్వాహక సంఘ సమావేశమునకు, అధ్యక్షులు గుడూరు తమ్మప్పగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ జొన్నలగడ్డ సీతారామశెట్టిగారు ఏలూరులో ఆకలిమృత్యువు వాతబడినందులకు సంఘమువారు సంతాపము తెలిపిరి.

సర్వారావుపేట రైలు ప్రమాదములో కష్టపడిన కుటుంబములకు పానభూతి ప్రకటించుచు ఆంధ్రా చేంబర్‌వారు అడిగినట్లు అనధికార దర్యాప్తునుజరిపించవలెనని రైల్వే అధికారులను కోరిరి.

క్షామపీడితమైన రాయలసీమ తెనుగునకై ఆంధ్రమహాసభాధ్యక్షులను సర్. పిజయానందగారుపడెడి ఆహారశ్రమను సంఘం పొగడుచూ ప్రజవారికి భూరివిరాళములు నొసంగవలెనని సంఘమువారు విజ్ఞప్తిచేసిరి.

క్షామపరిస్థితులు మారువరకు యుద్ధవిరాళాల వసూళ్లు చేయకూడదు

కట్టెలు, ఆహారధాన్యములు బళ్లారికి ధారాళముగా రవాణాచేయుట కెట్టి ఆటంకము లుండరాదనియు, మైసూరు, సంకూరు సంస్థానములనుండి బండ్లు వచ్చుటకు వసతి కల్గింపబడవలెననియు బళ్లారిలో అమ్మబడెడి బియ్యం చాలా హీనమైన రకమగుటవలన ప్రజారోగ్యము చెడుచున్నదనియు, క్షామజనము తంజోపతందములుగా బళ్లారి పట్టణమునకు బియ్యముకొనుటకై వచ్చుట ప్రజాశాంతికి భంగకరము కాన క్షామకొనములలోనికి వారికి బియ్యము నిచ్చుటకు డిపోలుపెట్టికొని, లేక, వారికి పెడికూలిని ధాన్యరూపముగా నిచ్చికొని ఇది అరికట్టవలెననియు, పోలీసులు తనిఖీ అధికారులు గృహస్థుల ఇండ్లలోనూరి ధాన్యములకొరకై శోధించుటను మానిపించి, ప్రతిగృహస్థు ఎంత ధాన్యమును తనఉపయోగమునకై నిల్వచేయవచునో అధికారరీత్యా ప్రకటన ఒకటి కావింపబడవలెననియు, కరువుపిల్లలలో యుద్ధసహాయార్థము జరిగిన విరాళపువసూళ్లను క్షామపరిస్థితులు మారువరకూ నిలిపివేయవలెననియు తీర్మానములు చేయబడెను.

విజయనగరంలో బియ్యంకరువు

సప్లయి కోటా సగం తగ్గించబడినది

విజయనగరం, జూలై 19:—

నూరు 1 నెల 15 దినములనుండి ఈ నగరవాసులకు బియ్యపుచీటీలను సబు కలెక్టరుగారు సరఫరాచేసిరి. వారపుదినచీటీలు గల మనిషికి అర్ధశేరు చొప్పున, దినచీటీలు నోజాకు ఒక కుటుంబమునకు శే 2 నూ॥ వారమునకు ఒక కుటుంబమునకు శే 12 లునూ హెచ్చుకాకుండగ బియ్యం ఇచ్చుచుండిరి. కాని మొన్నటినుండి పైపంపకములు సగానికి తగ్గించారు. అంశే మనిషి 1 కి నోజాకు ఒకపూట బియ్యం లభిస్తున్నాయన్నమాట. ఈ తగ్గింపుతో ప్రజలు దారి గానకున్నారు. కూలిప్రజ తల్లడిల్లుచున్నారు. దీనికంతటికి ఈ యమారిబియ్యపు కోటా తగ్గించుటయేచే ఇట్లు చేయుకలసివచ్చిన దని తెలియవచ్చుచున్నది.

ఈ కరువుకాలమున కూటి, గుడ్డి కష్టు మొదలగు పేద అనాథులకు ప్రేమసమాజమువారు అంబలి అన్నము దానము చేయుచున్నారు. జూన్ నెలకు అంబలి దాన ప్రతి గ్రహీతలు 12475 అన్నదాన ప్రతి గ్రహీతలు 4449 మంది అని సమాజమువారు ఒక ప్రకటనచేసిరి.

పాలకొండలో బియ్యంకొరత

పాలకొండ, జూలై 17:—

పాలకొండతాలూకాలో బియ్యముకొరతగానే యున్నది. ఉన్నచోట ప్రభుత్వమువారు ధాన్యపుకొట్లకు సీళ్లువేసి, పార్వతీపురము, బొబ్బిలి, సాలూరు, బాడంగిమైదుగ్రామవాసులకు పంపుచున్నారు. పాలకొండయందు ప్రభుత్వమువారిచే ఏర్పాటుచేయబడిన చౌకబియ్యపుడిపోలో నూడ బియ్యము విక్రయించుచుండుటలేదు. స్థానికులో ఆపరేటేట్ స్టోర్సువారు అధికారుల ఉత్తరవుల ననుసరించి ఉద్యోగస్థులకు తక్కుతక్కినవారికి బియ్యము విక్రయించుచుండుటలేదు. ప్రస్తుతము రూపాయి 1 కి 5 అడ్డాల బియ్యము కొరకున్నవి. అవి శుద్ధపరచినచో అధమము తవ్వెడు 8 సోలలు వరకు పనికిరావు. ధాన్యము ఎవరైనను మిల్లుయందు ఆడించుకొనుటకు అధికారుల ఉత్తరువు లేనిదే మిల్లుయజమానులు అంగీకరించుటకు వీలులేదు. యీ విధముగా బియ్యమునకు యిక్కట్లు కలుగుచున్నవి.

ఆంధ్రరాష్ట్ర సిద్ధికి ఐకమత్య మవసరము

అయిదవ గుంటూరుజిల్లా ఆంధ్ర మహాసభ

శ్రీ కోడూరి లక్ష్మీపతిరావుగారి అధ్యక్షోపన్యాసము

గుంటూరు, జూలై 19:—

ఈ దినము రేపు గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ అత్యంత వైభవముతో జరుపబడెను. సభకు గుంటూరుపౌరులు మహిళామణులు, ఆంధ్రనాయకులు, విద్యార్థులు విచ్చేసిరి. సభకు శ్రీవిజయానంద గజపతిరాజుగారు విచ్చేసిరి. శ్రీ రాళ్లగారు, శ్రీధరపల్లి వెంకటరావుగారు, శ్రీ కోడూరి లక్ష్మీపతిరావుగారు పుష్పమాలాలంకృతులైనతరువాత ప్రార్థనతో సభ జరుపబడెను. శ్రీ కారదా నిశేషనబాలికలు ప్రార్థన పలికిరి. శ్రీమతి స్వయంపాకుల కేమమ్మగారు శ్రీ విజయానందగజపతిరాజుగారిమీద రచించిన పద్యములను చదివిరి.

సభ ప్రారంభించుటకు జనాబ్ అలీబేగుగారు రాలేదు.

అధ్యక్షోపన్యాసము

శ్రీయుత కోడూరి లక్ష్మీపతిరావుగారు తమ అధ్యక్షోపన్యాసములో ఇట్లు చెప్పిరి:-

ఆంధ్రోద్యమములో అన్ని పార్టీలవారు చేరవచ్చును. ఉద్యోగులుకూడా చేరవచ్చును. రాష్ట్రం రాలేదని మనము కాంగ్రెసు నాయకులను నిందించుట సమంజసము కాదు. కాంగ్రెసునాయకులు మంత్రులగా నున్నప్పుడు ఆంధ్రరాష్ట్రతీర్మానము యేక గ్రీవముగా శాసనసభలో ఆమోదింపబడెను. ఇండియా కార్యదర్శికి అది పంపబడెను. కాని యే కారణమువల్లనో ఆ తీర్మానము ఫలితము పొందలేదు. మన ప్రయత్నములు నిరర్థకములైనవని అధైర్యపడకూడదు. దినదినమునకు ఆందోళన హెచ్చించవలెను.

దీనికి మన రాయలసీమ సహోదరుల సహాయము అత్యంతావశ్యకము. వారిని మనము క్షామపీడనుండి తొలగించవలెను. వారికి మనమీదనున్న దురభిప్రాయములు తొలగించవలెను. ఇందుకు మంచితరుణము వచ్చినది. మీరందరు ఆబాలగోపాలము మీకు కృతజ్ఞులు కాకుండ కానుకలిచ్చి మీపుకల సోదరప్రేమ చెలిబుచ్చండి.

